teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 43 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 18 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## మహారాష్ట్రలో తెలంగాణలోని 14 గ్రామాల విలీనం..?

మహారాష్ట్రలోనే గ్రామ రికార్డులు ఉన్నాయ్

మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవాంకులే సంచలన ప్రకటన



03

# కేటీఆర్- లోకేశ్ రహస్య భేటీలు



### గంజాయి బ్యాచ్ అంటూ కేటీఆర్‌పై రేవంత్ ఆరోపణలు

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్

ఏపీ మంత్రి లోకేశ్‌ను మాజీ మంత్రి కేటీఆర్ మూడు సార్లు అర్ధరాత్రి రహస్యంగా కలవాల్సిన అవసరం ఏమొచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. చీకట్లో కలవాల్సిన అవసరం ఏంటని నిలదీశారు.

న్యూ ఢిల్లీ, జులై 17 (తీన్మార్ న్యూస్): కేటీఆర్‌పై డ్రగ్స్ ఆరోపణలు కేటీఆర్ 'గంజాయి బ్యాచ్' అని, ఆయన చుట్టూ ఉన్నవారంతా డ్రగ్స్ తీసుకుంటారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ స్నేహితుడు, దర్శకుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని దుబాయ్‌లో ఆత్మహత్య చేసుకున్నారని, దీనికి సంబంధించిన ఫోరెన్సిక్

మిగతా 2 లో





## వాతావరణ కేంద్రం నగర ప్రజలకు అలర్ట్

### హైదరాబాద్లో కుములోనింబస్ తుఫాను విస్ఫోటనం

భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడి

కొన్ని జిల్లాల్లో రోజులపాటు భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ

హైదరాబాద్ వాతావరణ కేంద్రం నగర ప్రజలను అలర్ట్ చేసింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ అంతటా కుములోనింబస్ తుఫాను విస్ఫోటనం జరుగుతోందని వెల్లడించింది. ప్రధానంగా హైదరాబాద్‌లోని పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రదేశాల్లో భారీ వర్షం కురువనుందని తెలిపింది.



### రైతుల జీవితాల మార్పుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రధానమంత్రి ధన్-ధాన్య యోజన కీలక దశ: ప్రధాని

.. వివరాలు 2లో

## హెచ్సీఏ అక్రమాల కేసు వేళ కీలక పరిణామం

జగన్మోహన్ రావు రావడం వెనుక కేటీఆర్, కవిత హస్తం

ఆరోపిస్తూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు




02



### హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట

నమోదైన కేసును కొట్టివేసిన హైకోర్టు

.. వివరాలు 2లో



### సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలపై స్పందించిన కిషన్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు పెట్టుబడులు

కోల్ ఇండియా, ఎన్ఎల్సీ ఇండియా సంస్థల సంసిద్ధత

సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

.. వివరాలు 2లో

## ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదల

జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం

అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ




02

## జల వివాదాలపై సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు, పౌరుషం లేదా?



ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ జలశక్తి మీటింగ్‌పై కవిత తీవ్ర ఆరోపణలు

రేవంత్ వెంటనే రాజీనామా చేయాలి: కవిత డిమాండ్

హైదరాబాద్, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఢిల్లీలో కేంద్ర జలశక్తి నిర్వహించిన మీటింగ్‌లో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు, పౌరుషం లేదా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం బంజారా హిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ, బనకచర్ల అంశంపై తాము చర్చలకు వెళ్లేది లేదని సీఎం రేవంత్ రెడ్డి మొదట 'మేకపోతు గాంభీర్యాన్ని' ప్రదర్శించారని, కానీ, "దొంగలు

మిగతా 2 లో




## బీఆర్ఎస్ కార్యకర్తకు బెయిల్ వచ్చినా మరో కేసులో అరెస్ట్

జైలు నుంచి విడుదల కాకముందే మరో కేసులో అరెస్ట్

'ఎక్స్' ఖాతా వేదికగా తెలంగాణ పోలీసులకు వార్నింగ్

హైదరాబాద్, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని జనగామ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ శశిధర్ గౌడ్ (నల్లబాలు) కు గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఆయన జైలు నుంచి విడుదల

మిగతా 2 లో

## తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు హాట్ కామెంట్స్

### కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

ఖండించిన మాజీ మంత్రి హరీశ్ రావు

బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి వైఖరిపై విమర్శలు

కేటీఆర్‌పై ఆరోపణలు - క్షమాపణ చెప్పాలని డిమాండ్



02



## మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి

### ములుగులో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి సీతక్క

ములుగు, జూలై 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న మంత్రి సీతక్క, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 5 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్‌కు సిట్ నోటీసులు

జూలై 24న విచారణకు హాజరు కావాలని ఆదేశం



05

## జనగామ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు



05

సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

అభ్యసన సామర్థ్యాల్లో దేశంలోనే టాప్ 50లో జనగామ

# వాతావరణ కేంద్రం "నగర ప్రజలకు" అలర్ట్



హైదరాబాద్, జూలై 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ వాతావరణ కేంద్రం నగర ప్రజలను అలర్ట్ చేసింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ అంతటా కుములోనింబస్ తుఫాను విస్ఫోటనం జరుగుతోందని వెల్లడించింది. ప్రధానంగా హైదరాబాద్‌లోని పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రదేశాల్లో భారీ వర్షం కురువనుందని తెలిపింది. ఇళ్లకు వెళ్లే వాళ్లు త్వరగా బయలు దేరాలని సూచించింది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఏపీ, తెలంగాణకు శుక్రవారం ఉదయం వాతావరణశాఖ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఈ రెండు రోజులపాటు కొన్ని జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడొచ్చని అంచనా వేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజా బులెటిన్ ప్రకారం హైదరాబాద్‌తో సహా నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఉదయం వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇక ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. మరికొన్ని చోట్ల బలమైన ఉపరితల గాలులు వీస్తాయని హెచ్చరించింది.

## సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలపై స్పందించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణల నేపథ్యంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దీనికి స్పందిస్తూ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గురువారం సీఎం రేవంత్‌కు తెలంగాణ అభివృద్ధిపై ఒక లేఖ రాశారు.

**సౌర, పవన విద్యుత్ ప్లాంట్లకు రూ.10 వేల కోట్ల పెట్టుబడులు**

రాష్ట్రంలో విస్తృతంగా పెట్టుబడులు పెట్టేందుకు కోల్ ఇండియాతో పాటు ఎన్ఎల్‌సీ ఇండియా సంస్థలు సిద్ధంగా ఉన్నాయని కిషన్ రెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. సౌర, పవన విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆ రెండు సంస్థలు ముందుకు వచ్చాయని వివరించారు. అదేవిధంగా, పంప్డ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంటే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యక్షంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని కిషన్ రెడ్డి తన లేఖలో ప్రస్తావించారు.

## హెచ్‌సీఏ అక్రమాల కేసు వేళ కీలక పరిణామం




హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాల కేసు వేళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. హెచ్‌సీఏ ఎన్నికల్లోకి హఠాత్తుగా జగన్మోహన్ రావు రావడం వెనుక కేటీఆర్, కవిత హస్తం ఉందని ఆరోపిస్తూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టీసీఏ అధికారులు సీఐడీ అడిషనల్ డీజీ చారు సిన్హా ను కలిశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా జగన్మోహన్ రావు గెలవగానే తన విజయం కేటీఆర్, కవిత, హరీష్ రావుకి అంకితం చేసినట్లు చెప్పారని గుర్తు చేస్తూ టీసీఏ ఫిర్యాదులో పేర్కొంది. అలాగే కవిత, కేటీఆర్‌తో పాటు హెచ్‌సీఏ లో ఉన్న మరికొందరు అక్రమార్కులపై కూడా దర్యాప్తు చేయాలని కోరింది. అలాగే క్రికెట్ అభివృద్ధికి గ్రాంట్ల రూపంలో బీసీసీఐ నుంచి గత 10 సంవత్సరాలలో దాదాపు రూ.500 నుంచి 600 కోట్ల వరకు హెచ్‌సీఏ కి పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చాయి. అయినప్పటికి హైదరాబాద్‌లో ఎక్కడా క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ఆధారాలు లేవు. హెచ్‌సీఏ కోసం ఎటువంటి ఆస్తులను నిర్మించలేదు. క్లీన్ అండ్ ఫ్రీ ఆస్తులను కొనుగోలు చేయలేదు. కానీ గత 10 సంవత్సరాలుగా హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లలో చాలా మంది వ్యక్తిగత ఆస్తుల పెరుగుదలను పరిశీలిస్తే, హెచ్‌సీఏలో ప్రబలంగా ఉన్న అవినీతి మరియు మోసపూరిత కార్యకలాపాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చని ఈ కోణంలో కూడా దర్యాప్తు చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీని కోరింది.

## కేటీఆర్- లోకేశ్ రహస్య భేటీలు



**మొదటి పేజీ తరువాయి**

రిపోర్టును తెప్పించామని తెలిపారు. డ్రగ్స్ తీసుకునే వారితో తానేం మాట్లాడతానని అన్నారు. కేటీఆర్ చిట్టా మొత్తం తన వద్ద ఉందని చెప్పారు.

**వైట్ ఛాలెంజ్, కోర్టు స్టే**

'వైట్ ఛాలెంజ్' విసిరితే పారిపోయింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. డ్రగ్స్‌పై మాట్లాడకుండా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని ఆరోపించారు.

**ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఖండన**

తాము ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి కాకుండా ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాపత్రయ పడుతున్నారని అన్నారు.

**బీసీ రిజర్వేషన్లు - ఆర్డినెన్స్ VS చట్టం**

42% బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం: 42% బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్, రాష్ట్రపతి దగ్గరికి వచ్చిన చట్టం రెండు వేర్వేరని వివరించారు. బీఆర్ఎస్ పదేళ్లలో సాధించలేనిది తాము సాధించామని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు**

కేసీఆర్ 2018లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్లు 50% మించేది లేదంటూ చట్టం చేశారని విమర్శించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలకు దమ్ముంటే గుజరాత్, యూపీ, మహారాష్ట్ర రాష్ట్రాలలో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లను తీసేయాలని సవాల్ విసిరారు. బీసీలకు 42% సీట్లిచ్చి సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**అవినీతి కేసుల్లో ఈడీ జోక్యంపై ప్రశ్నలు**

ఈడీ ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: గొర్రెలు, ఫార్ములా ఈ రేస్ కేసు, జీహెచ్ఎంసీ ఆఫీసర్ శివ బాలకృష్ణ కేసులోకి ఎంటరైన ఈడీ ఎందుకు అరెస్టు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈడీ జోక్యం చేసుకున్నప్పుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ శాఖకు సంబంధించిన మంత్రిని కలిసి ఎందుకు ఫాలో అప్ చేయడం లేదని అన్నారు.

**దర్యాప్తు పారదర్శకత**

రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు పారదర్శకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. దేనికైనా సమయం రావాలని, పోరాటం తన చివరి అస్త్రమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని హైకోర్టు పరిశీలిస్తోందని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు కేసులపై విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఏ సినిమాలోనైనా విలన్లే చివర్లో శిక్షించబడతారని, ఇక్కడా అదే జరగబోతోందని వ్యాఖ్యానించారు.

**బీజేపీ-బీఆర్ఎస్ బంధం**

అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీని కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. పాలన అంటే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడం కాదని, కేసీఆర్ ప్రతిపక్ష నేతగా తన పాత్ర పోషించడం లేదని, ఆయన వచ్చి సలహాలు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

**జలశక్తి మంత్రిత్వ శాఖ మీటింగ్‌పై వివరణ**

**తెలంగాణ వాదన వినిపించేదెవరు?**

జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన మీటింగ్‌కు తాను హాజరు కాని పక్షంలో తెలంగాణ వాదన ఎవరు వినిపిస్తారని సీఎం ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను రాష్ట్ర సమస్యలపై పిలిస్తే ఎందుకు వెళ్లొద్దన్నారు. తనను 'జై తెలంగాణ' అనడం లేదని ఏడ్చేవాళ్ళు పార్టీ పేరులో తెలంగాణను ఎందుకు తొలగించుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ చనిపోయి బీజేపీని బతికించిందని చెప్పారు.

**కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు**

**299 టీఎంసీలు అంగీకరించింది ఎవరు?**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కృష్ణా జలాలు 299 టీఎంసీలు చాలని సంతకాలు పెట్టింది హరీశ్ రావని, అప్పుడు 'ఎవడబ్బ సొమ్మని' ఒప్పుకున్నారని సీఎం ప్రశ్నించారు. తెలంగాణకు చేయాల్సిన నష్టమంతా చేసింది కేసీఆరేనని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో పనిచేస్తామని సీఎం అన్నారు. కేసీఆర్ గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని, ఆయన అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.

## జల వివాదాలపై సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు, పౌరుషం లేదా?..?

**మొదటి పేజీ తరువాయి**

దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా" రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి ఏపీతో చర్చల్లో పాల్గొన్నారని కవిత ఫైర్ అయ్యారు. పైగా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ఎదుర్కొని పండగ వాతావరణంలో ఒకరికొకరు సన్మానాలు చేసుకున్నారని కవిత మండిపడ్డారు.

**రేవంత్ వెంటనే రాజీనామా చేయాలి: కవిత డిమాండ్**

జలశక్తి మీటింగ్ అజెండాలో తొలి అంశమే బనకచర్లపై ఉంటే సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సమావేశాన్ని బహిష్కరించాల్సింది పోయి తీరిగ్గా కూర్చొని అప్పనంగా కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి గిఫ్ట్ కింద ఇచ్చేశారని కవిత ఆరోపించారు. ఒకవేళ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులు శాశ్వతంగా హరించుకుపోతాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. జలశక్తి సమావేశంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఓ ప్రెస్ నోట్ విడుదల చేసిందని, అందులో క్లియర్‌గా బనకచర్లపై చర్చ జరిగినట్లుగా ఉందన్నారు. కానీ, సీఎం రేవంత్ అసలు మీటింగ్‌లో బనకచర్ల ప్రస్తావనే రాలేదని బుకాయించడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణకు జరుగుతోన్న నష్టంపై సీఎం రేవంత్ రెడ్డికి అసలు సీరియస్‌నెస్ లేదని, రాష్ట్రాన్ని పాలించే హక్కు ఏనాడో కోల్పోయారని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బనకచర్ల వల్ల ఆంధ్రప్రదేశ్‌కు కూడా లాభం లేదని, కుట్ర పూరితంగా కాంట్రాక్టర్ల కోసం చేపడుతున్న ప్రాజెక్టు అని అన్నారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టును తక్షణమే ఆపాలని లేని పక్షంలో జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**రేవంత్ రెడ్డి విజయాలు కొత్తవి కావు: ఎమ్మెల్సీ కవిత**

జలశక్తి మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి నాలుగు విజయాలు సాధించామంటూ గొప్పలు చెబుతున్నారని, అందులో కొత్తవి ఏమి లేవని




ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేసే అంశం ఇప్పటిది కాదని, ఫేజ్-1 పనులు ఎప్పుడో ప్రారంభం అయ్యాయని, ఇది ఫేజ్-2 అని తెలిపారు. ఇక కేఆర్ఎంబీ కార్యాలయం ఆంధ్రాలో, గోదావరి రివర్ బోర్డు తెలంగాణలో ఉండే అంశం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్నదేనని పేర్కొన్నారు. అదేవిధంగా ఆంధ్రా భూభాగంలో శ్రీశైలం ప్రాజెక్టుకు మరమ్మతులు ఆ రాష్ట్రం, తెలంగాణలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మరమ్మతులు మనం చేయాలని అదే చట్టంలో పొందుపరిచారని వివరించారు. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి తమ విజయాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఆఫీసర్స్ కమిటీ నదుల అనుసంధానంపై ఏనాడో ఏర్పాటు చేశారని, అందులో కొత్తగా తెలంగాణకు తీవ్ర నష్టం చేకూర్చే బనకచర్ల ప్రాజెక్టు వచ్చి చేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏం లేదని, తెలంగాణ జల హక్కులను చంద్రబాబు కాళ్ల దగ్గర పెట్టి రావడం ఒక్కటే కొత్తదనమని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు.

**బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ ఆర్డినెన్స్ సరైనదే: కవిత**

సీఎం రేవంత్ రెడ్డి జలశక్తి మీటింగ్‌కు వెళ్లింది రాష్ట్ర ప్రయోజనాలకు కాదని, మెఘా కంపెనీ చేపడుతోన్న రూ.85 వేల కోట్ల ప్రాజెక్ట్‌లో తన వాటా కోసమని కవిత తీవ్ర విమర్శలు చేశారు. ఈ నెల 21న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్లు, బనకచర్లపై అంశంపై తాడోపేడో తేల్చుకురావాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ ఆర్డినెన్స్ సరైందనేనని కవిత అన్నారు. ఆర్డినెన్స్ వద్దని బీఆర్ఎస్ నేతలు చెప్పడం తప్పని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిపుణులతో చర్చించాకే తాను ఆర్డినెన్స్‌కు పూర్తి మద్దతు ఇచ్చానని అన్నారు. చివరికి బీఆర్ఎస్ వాళ్లు తన దారిలోకి రావాల్సిందేనని తెలిపారు. తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ స్పందించలేదని ఆ అంశాన్ని పార్టీ విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## రైతుల జీవితాల మార్పుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



న్యూ ఢిల్లీ, జులై 17 (తీన్మార్ న్యూస్): రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ లక్ష్యం దిశగా ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన మరో కీలకమైన అడుగు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. %ఀ% సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో, ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇది వ్యవసాయ రంగంలో వెనుకబడిన జిల్లాల్లో పంట ఉత్పత్తిని పెంచడమే కాకుండా మన ఆహార సరఫరాదారుల ఆదాయాన్ని కూడా పెంచుతుందని అన్నారు. 2025-2026 నుండి ప్రారంభించి ఆరు సంవత్సరాల పాటు 100 జిల్లాలను కవర్ చేయడానికి "ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన"ను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ పథకం నీతి ఆయోగ్ యొక్క ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం నుండి ప్రేరణ పొందింది, ఇది వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించే మొట్టమొదటిది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం మరియు దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం ఈ పథకం లక్ష్యమని అధికారిక ప్రకటనలో తెలిపింది. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన కింద 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు 2025-26 బడ్జెట్ ప్రతిపాదనల్లో భాగంగా ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం 11 విభాగాలలో ఉన్న 36 పథకాలు, ఇతర రాష్ట్ర పథకాలు మరియు ప్రైవేట్ రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా అమలు చేయబడుతుంది. తక్కువ ఉత్పాదకత, తక్కువ పంట తీవ్రత మరియు తక్కువ రుణ పంపిణీ అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. 20,000 కోట్ల రూపాయల వరకు వ్యయంతో ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ మరియు దాని ఇతర జాయింట్ వెంచర్లు లేదా అనుబంధ సంస్థలలో పెట్టుబడి పెట్టడానికి ఏన్టీపీసీ లిమిటెడ్‌కు విద్యుత్‌ను విస్తరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు ఈ చర్య ఒక ప్రోత్సాహకంగా నిలుస్తుందని ప్రధాని మోదీ అన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నిర్మాణ దశలో, అలాగే కార్యకలాపాలు మరియు నిర్వహణ దశలో స్థానిక ప్రజలకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి.

## హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డికి భారీ ఊరట

**నమోదైన కేసును కొట్టివేసిన హైకోర్టు**

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. గచ్చిబౌలి పీఎస్‌లో తనపై నమోదైన కేసును గురువారం హైకోర్టు కొట్టివేసింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని ఆరోపణలతో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీంతో 2016 లో సీఎం రేవంత్ రెడ్డి, సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యలపై గచ్చిబౌలి పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కేసును కొట్టివేయాలని 2020లో సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 20 వ తేదీన ఇరువైపుల వాదనలు ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు గురువారం ఉత్తర్వులు వెలువరించింది. ఘటన జరిగిన సమయంలో రేవంత్ రెడ్డి అక్కడ లేరని దర్యాప్తులో తేలిందని విచారణ చేపట్టిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఫిర్యాదుదారు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

## ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్ https://tgche.ac.in ను సంప్రదించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50% మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 CGPA సాధించిన NRI లేదా NRI స్పాన్సర్డ్ అభ్యర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15% వరకు అవకాశం కల్పించారు. ఎన్ఆర్ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లను JEE (మెయిన్స్) ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45% కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను TGEAPCET-2025లో అర్హత సాధించిన అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45% (రిజర్వ్ కేటగిరీల అభ్యర్థులకు 40%) మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. ముఖ్యమైన తేదీలు (తాత్కాలిక షెడ్యూల్):

నోటిఫికేషన్ విడుదల: 19.07.2025. అడ్మిషన్ల ముగింపు: 10.08.2025.

అడ్మిషన్ జాబితాల సమర్పణ: 25.08.2025.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్‌కు సిట్ నోటీసులు

తెలంగాణ బ్యూరో, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సిట్ అధికారులు విచారిస్తూనే ఉన్నారు. ఈ విచారణలో భాగంగా, గతంలో తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు ఆరోపించి ఫిర్యాదు చేసిన నేతలకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి వారి వాంగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో నేతలు సిట్ అధికారులకు తమ వాంగ్మూలం ఇచ్చారు. ఈ క్రమంలోనే, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సిట్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూలై 24న లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసుల్లో పేర్కొంది. మరి కేంద్ర సహాయక మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ సిట్ విచారణకు హాజరవుతారా లేక మరో తేదీని కోరుతూ వివరణ ఇస్తారా అనేది వేచి చూడాలి.

## బీఆర్ఎస్ కార్యకర్తకు బెయిల్ వచ్చినా మరో కేసులో అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

కాకముందే మరో కేసులో శశిధర్ గౌడ్‌ను రామగుండం పోలీసులు అరెస్ట్ చేసినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

**పోలీసులకు కేటీఆర్ వార్నింగ్**

ఈ అరెస్ట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గురువారం తన 'ఎక్స్' ఖాతా వేదికగా తెలంగాణ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలు జరుగుతున్నది అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. "అధికారంలో ఎవరు శాశ్వతంగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మాకు కూడా ఒక రోజు వస్తుంది" అని కేటీఆర్ హెచ్చరించారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తెలంగాణ డీజీపీకి ట్యాగ్ చేశారు.

**శశిధర్ గౌడ్‌పై పలు కేసులు, బీఆర్ఎస్ ఆరోపణలు**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన 'ఎక్స్' ఖాతాలో బీఆర్ఎస్ చేసిన ట్వీట్‌ను శశిధర్ రీట్వీట్ చేయడంతో ఆయనపై కరీంనగర్, గోదావరిఖని, రామగుండం, హైదరాబాద్‌లో మొత్తం ఐదు వేర్వేరు కేసులను నమోదు చేశారు. సుమోటోగా కేసు నమోదు చేసిన కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు జూన్ 29న ఆయనను అరెస్ట్ చేశారు. అయితే, అధికార పార్టీ ఒత్తిడి మేరకు పోలీసులు అత్యుత్సాహంతో శశిధర్ గౌడ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# డిఆర్డిఓ నరేష్ సేవలు అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): జిల్లాకు గత సంవత్సరం ఫిబ్రవరి 14న విధులలో చేరిన నరేష్ డిఆర్డీఓ విధుల నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. జగిత్యాల జిల్లాకు మే 28న వెళ్లిన సందర్భంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నరేష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. డిఆర్డిఓగా నరేష్ విధులు నిర్వర్తించిన కాలంలో ఉపాధిహామీ పథకం పనులు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అలాగే సరస్వతి పుష్కరాల నిర్వహణలో స్టాళ్లు ఏర్పాటు, గిరి వికాసం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన శైలిలో చురుకుగా వ్యవహరించారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అందించిన సేవలకు నరేష్‌ను జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఆర్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎస్బిఎం కో ఆర్డినేటర్ భాస్కర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు శంకరయ్య, స్వామి, ఉదయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల యూనివర్సిటీ బంద్ వాయిదా

**ఈనెల 19న విద్యార్థులకు పరీక్షల కారణంగా నిర్ణయం**

**మిగతా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయి**

**కేయూ విద్యార్థి సంఘాలు**

హనుమకొండ కేయు, జూలై 17 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం గత నెల 17వ తారీకున యూనివర్సిటీ పాలకమండలి 15 ఎకరాల భూమిని కేటాయించాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా చేస్తున్న పోరాటంలో భాగంగా ఈనెల 19వ తారీఖున యూనివర్సిటీ బంద్ కీ పిలుపునివ్వడం జరిగినది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదనీ, దానిని యూనివర్సిటీ భూముల్లో కాకుండా ప్రభుత్వ భూములల్లో నిర్మించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. మేము యూనివర్సిటీ అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటర్నల్, మరియు ఇతర పరీక్షల కారణంగా విద్యార్థుల కోరిక మేరకు బందును వాయిదా వేస్తున్నట్టు యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఏఐఎస్టిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మహేష్, ఎస్ఎస్యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, ఏఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్, బిఆర్ఎస్వి నాయకులు పస్తం అనిల్ కుమార్ వారు మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ భూమిని ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం పాలకమండలి, వీసీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు అన్నారు.

# కాయకల్ప్ అవార్డుల్లో మెరిసిన మహబూబాబాద్ జిల్లా



మహబూబాబాద్ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): ప్రజారోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, అంటువ్యాధుల నియంత్రణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కాయకల్ప్ అవార్డుల్లో మహబూబాబాద్ జిల్లాలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బెస్ట్ ఆరోగ్య కేంద్రంగా ఎంపికై 2 లక్షల నగదు బహుమతి గెలుపొందగా, మరిపెడ కురవి కొత్తగూడ కేసముద్రం ఇనుగుర్తి దంతాలపల్లి మల్యాల నెల్లికుదురు బలపాల ఆరోగ్య సంస్థలు మరోసారి ప్రతిభ కనబరిచి ప్రోత్సాహక బహుమతులను గెలుపొంది గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేడు తెలిపారు. ఇక ఆయుష్మాన్ ఆరోగ్య మంత్రి వాళ్ళ విషయాలకు వస్తే పర్వతగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బెస్ట్ గా ఎన్నిక కావడం జరిగింది అంతేకాకుండా పెద్ద ముప్పారం బయ్యారంIII ఆరోగ్య మందిరాలు I, II రన్నర్ అప్ గా నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీలు), సబ్ సెంటర్లు (ఎస్సీలు) సంరక్షణ నాణ్యతను మెరుగుపర్చడం, పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడం, రోగి స్నేహపూర్వక సేవలను అందించడంలో అసాధారణ నిబద్ధతను ప్రదర్శించాయి. వారి విజయాలు ఆరోగ్య సిబ్బంది యొక్క అవిశ్రాంత అంకితభావాన్ని మరియు స్థానిక పరిపాలన యొక్క మద్దతును ప్రతిబింబిస్తాయి. అవార్డు పొందిన అన్ని ఆరోగ్య కేంద్రాలకు డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పీహెచ్సీ/ ఎస్సీ స్థాయిలో ప్రతిష్ఠాత్మక కాయకల్ప అవార్డులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. మీ సమిష్టి కృషి, పరిశుభ్రత పట్ల నిబద్ధత మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ నిజంగా ఒక బెంచ్ మార్క్ ను సెట్ చేశాయి. మీరందరూ భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని ఆయన పేర్కొన్నారు.

# యువకులకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

మహబూబాబాద్ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ (TGMBCDC), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్యాలను (Soft Skills Training, Personality Development, Resume Building, Communication Foundation, Mock Interviews, Self Confidence Building & Mental Wellbeing Training) పెంపొందించడానికి హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి M నరసింహ స్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ (04) రోజులు ఇవ్వబడుతుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజన మరియు వసతి సదుపాయం కల్పించబడుతుందని అన్నారు.

**అర్హతలు:**

1. వయస్సు: 21 నుండి 30 సంవత్సరాల వరకు 2. విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
3. ఆధార్ కార్డు 4. కుల ధృవీకరణ పత్రం (ఎంబిసి 36 కులాల వారు మాత్రమే)
5. ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు మరియు పట్టణ ప్రాంతంలో రూ.2.00 లక్షల వరకు కావున, మహబూబాబాద్ జిల్లాలోని అత్యంత వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతీ యువకులు తేది 22-07- 2025 వరకు ఆన్లైన్ వెబ్సైట్ tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారాలకు సంబంధిత ధృవ పత్రాలను జతపరిచి జిల్లాలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి గారి కార్యాలయంలో (District BC Development Office) తేది: 22-07-2025 సాయంత్రం 5:00 గంటల లోగా సమర్పించాలని గారు తెలిపారు. ఈ శిక్షణను జిల్లాలోని / రాష్ట్రంలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులు మెరుగైన ఉపాధికి వాడుకోవాలని, మరిన్ని బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని కోరారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి**

**మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**




ములుగు జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి

పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గంలో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు.

మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసికు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు**

మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.

పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.

**ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివృద్ధి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు

**మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**మహిళల స్వాలంబన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది**

**మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, జూలై 17 (తీన్మార్ న్యూస్): గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని వేల్లంపల్లి రోడ్ యందు మహాదేవ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పరకాల నియోజకవర్గస్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్ లు స్నేహ శబరిష్ డాక్టర్ సత్య శారద తో కలిసి వడ్డీ లేని రుణాలు, బీమా చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహిళల అభివృద్ధికి సోలార్ ప్లాంట్లు, ఉచిత బస్సులు ప్రయాణం, పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు, బజార్లు, స్కూల్ యూనిఫాం స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల వంటి అంశాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.వెనుకబడిన మహిళలకు చేయూతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.అధికారుల సహకారంతోనే మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నాం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో మహిళల సంక్షేమానికి రూ. లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు.అదే సమయంలో చట్టసభలలో రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి పంపినట్టు వెల్లడించారు.ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు.



# ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయితి సెక్రటరీల ద్వారా ఎం పి డి ఓ కార్యాలయంలో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని, వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మహారాష్ట్రలో తెలంగాణలోని 14 గ్రామాల విలీనం..?

తెలంగాణ బ్యూరో, జూలై 17 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర బార్డర్‌లో ఉన్న తెలంగాణలోని 14 గ్రామాలను త్వరలోనే మహారాష్ట్రలో విలీనం చేయనున్నట్లు మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవాంకులే అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ, రాజూరా, జీవతి తాలూకాలో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఈ 14 గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేస్తామని బవాంకులే స్పష్టం చేశారు. 14 గ్రామాల ప్రజలు, అధికారులు, అన్ని పార్టీల నేతల డిమాండ్ మేరకు తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు.

**మహారాష్ట్రలోనే గ్రామ రికార్డులు ఉన్నాయని ప్రకటన**

విలీనం చేయనున్న ఈ 14 గ్రామాలకు చెందిన రికార్డులు, జమాబందీ అన్ని మహారాష్ట్రలోనే ఉన్నాయని, తెలంగాణ వద్ద ఎటువంటి రికార్డులు లేవని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. తన ఆదేశాలతో విలీన ప్రక్రియ ప్రారంభమైందని, తెలంగాణలో ఉన్న ఈ 14 గ్రామాలను చంద్రపూర్ జిల్లాలో అధికారికంగా కలపనున్నట్లు మంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పష్టం చేశారు. ఈ ప్రకటనపై తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.



# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వడ్డీ లేని రుణాల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం




హనుమకొండ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల నడి కూడా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి,తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజకవర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లెయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారిని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. అధికారులుగా, పైలెట్లుగా, వ్యోమగాములు గా.. ఇలా భిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, మహిళలు ఏదైనా సాధించడానికి ఇదొక నిదర్శనం అన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరుల ను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా డెయిరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో చేయడంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు కృషి మరువలేనిదన్నారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 32 కోట్ల రూపాయలతో మహిళల భాగస్వామ్యంతో మహిళా డెయిరీ ని త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. 3238 మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతున్న పాకాల మహిళా బ్యాంక్ మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజనాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ను ఎంచుకున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా డెయిరీకి ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలను గుర్తించే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. సెర్ఫ్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ తహసీల్దార్లు, డిఆర్డిఏ అధికారులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ వేదికగా కలెక్టర్ ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

## NAS ఫలితాల్లో దేశంలో 50 జిల్లాలో తెలుగు రాష్ట్రాల్లో ఒక్క జనగాంకే చోటు

## కలెక్టర్ దిశానిర్దేశంతో ఫలితాల సాధనలో విద్యార్థుల ప్రతిభ






జనగామ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): NAS ఫలితాల్లో దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 50 జిల్లాలో జనగాంకి చోటు దక్కిన నేపథ్యంలో నిత్యం సమీక్షలు, సందర్శనలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిశా నిర్దేశం వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను గురువారం ట్విట్టర్ వేదికగా కలెక్టర్ ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అభినందించారు. నిరంతరం సమీక్షలు, పరిశీలనలతో జిల్లా విద్యాశాఖకు దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో మంచి ర్యాంకులు వచ్చేలా చేసిన కలెక్టర్ కి deo భోజన్న,జిల్లా విద్య శాఖ సిబ్బంది ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్న క్రమంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. NAS ఫలితాల్లో జనగాం 50 ఉత్తమ జిల్లాల్లో చోటు రావడానికి గల కారణాలు కలెక్టర్ మాటల్లోనే ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పాఠ్యాంశాల బోధన తీరు ఉండాలని కార్యాచరణ రూపొందించాం. ప్రతి విద్యార్థిలో అంతర్గతంగా ప్రతిభ దాగి ఉంటుందని ఉపాధ్యాయులు వారి బోధన తీరుతో వారిలో ఉన్న సామర్థ్యాలు గుర్తించినప్పుడు అవి బయటకు వస్తాయి. ఇందులో భాగంగానే NAS పరీక్ష కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాము. వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించి ప్రశ్నల నిధి ని తయారీ చేసి సబ్జెక్ట్ ఫోరమ్‌ల ద్వారా ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా ఆన్‌లైన్ సెషన్‌లను ఏర్పాటు చేశాము. పాఠశాల స్థాయిలో నిర్వహించిన NAS-సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించి నిరంతర మూల్యాంకనం కోసం వారాంతపు లఘు పరీక్షలు (Slip Tests) నిర్వహించి తరగతి స్థాయిలో ప్రతిరోజూ నమూనా ప్రశ్నలు చర్చించడం, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత, మార్గదర్శకత్వం, NASపై ప్రత్యేక తరగతులు నిర్వహించాము. ప్రతి నెలా పాఠశాల సముదాయ స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి ఈ సమావేశాలలో NAS మోడల్ ప్రశ్నపత్రాల తయారీ అలాగే చర్చ, ముఖ్యమైన అధ్యాయాలపై విద్యార్థులు దృష్టి సారించేలా చేశాము. ప్రతి నెలలో మండల స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించాము. NAS సర్వే కోసం నిర్దేశించిన మూల్యాంకన పద్ధతులను అనుసరించి NAS రాష్ట్ర స్థాయి మాక్ టెస్ట్‌ల నిర్వహణ జరిగింది. DRPలు రూపొందించిన ప్రత్యేక సాధన సామగ్రి చాలా ఉపయోగ పడింది. సీనియర్ ప్రధానోపాధ్యాయులు, DRPలతో కూడిన ప్యానెల్ పర్యవేక్షణ బృందాల తో ఎప్పటికప్పుడు తనకీలు నిర్వహించి ,వారితో NAS పరీక్షలపై సంపూర్ణ అవగాహన పర్చాం. ప్యానెల్ తనిఖీ సభ్యుల ద్వారా (ఆన్-ది-స్పాట్)లో NAS ప్రశ్నల సరళి పై చర్చించి వారి ద్వారా విద్యార్థుల్లో సామర్థ్య నిర్మాణం చేశాం. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, T-SAT లైవ్ ఎక్స్‌పర్ట్ మార్గదర్శకత్వంతో NAS సంసిద్ధత కోసం ICT పరిజ్ఞానాన్ని వినియోగాన్నీ పెంచాం. తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సమావేశాలలో తల్లిదండ్రులలో NASపై అవగాహనను పెంపొందించి వారి పిల్లలు ఇంటి వద్ద చదివేటట్లుగా తీరిదిద్దాం. విద్యార్థుల గైర్హాజరు తగ్గించి NAS సంసిద్ధత కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారు. ఉపాధ్యాయులచే క్రమం తప్పకుండా పర్యవేక్షణ కోసం విద్యార్థులతో వాట్సాప్ గ్రూపులను సృష్టించి NAS పరీక్ష పట్ల భయాన్ని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాము. జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా (మాక్) నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులతో నేరుగా సంభాషించడానికి వర్చువల్ సమావేశాలు నిర్వహించాము. ముఖ్యంగా 3వ తరగతి విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి రీడింగ్ రైటింగ్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేశాము. నవంబర్ 15, 2024 నుండి ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించి ఆ సమయంలో అన్ని పాఠశాలల్లో NAS నమూనా ప్రశ్నలను రోజువారీ సాధన చేపించాము.

# అశ్వరావుపేట పట్టణాన్ని సుందరీకరిస్తాం

## దొంతికుంట చెరువుకు రింగ్ బండ్ - ప్రణాళికలు సిద్ధం చేయండి

## అశ్వరావుపేట మార్నింగ్ వాక్‌లో మంత్రి పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న అశ్వరావుపేట పట్టణాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, సుందరీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఉదయం అశ్వరావుపేట రింగ్ రోడ్ నుండి దొంతికుంట చెరువు వరకు మంత్రి మార్నింగ్ వాక్ అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తో కలసి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి ప్రజలను పలకరిస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇటీవలగా మున్సిపాలిటీగా ఏర్పడిన అశ్వరావుపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దొంతికుంట చెరువు పరిసరాలలో ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్ బండ్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ప్రజల కోసం విశ్రాంతి కేంద్రంగా అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం కలిగిన పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టణంలోని రహదారుల వెంట చెత్త వెంటనే తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు మురుగునీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు, డ్రైనేజీ లైన్ల నిర్మాణం, విద్యుదీకరణ వంటి పనులు విడతల వారీగా చేపడతామన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నూతన మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రహదారుల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించాలి

## నెంబర్ వన్ స్థాయికి చేరాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం బావుంది. స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది.. ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

## విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




హనుమకొండ కేయు, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీరస తెలపడం జరిగింది అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించాకోపోవడంతోనే సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపక్షాన లేడని తెలిపోయిందనీ అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారనీ అన్నారు. అదేవిదంగా గురకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థుకు ఫుడ్ పాయిజాన్ అవుతూ కొంతమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలు పరిస్కారించకపోవడం చాలా బాధాకరం అని మంద నరేష్ అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బోలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలంఅయ్యిందని అన్నారు. అదేవిదంగా జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు బ్రాంచీలు ఒక దగ్గర పరిమిషన్ తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులు వసులు చేస్తున్నాయని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ అన్నారు లేని యెడలో జిల్లాలో ఏబి ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు కొమ్ము మధు నందు ఉదయ్ పవన్ అరవింద్ నవీన్ తరుణ్ గణేష్ వంశీ గోవింద్ సమ్మయ్య సూర్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు

తెలంగాణ బ్యూరో, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని జనగామ జిల్లా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 50 ఉత్తమ జిల్లాల్లో చోటు దక్కించుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన ఏకైక జిల్లా జనగామ కావడం విశేషం. ఈ విజయం వెనుక కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృషి ప్రశంసనీయం.

**కలెక్టర్ రిజ్వాన్ బాషాకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు**

ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా జనగామ జిల్లాను ప్రశంసించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్లో దేశంలోని 50 అత్యుత్తమ జిల్లాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి జనగామ జిల్లా చోటు సంపాదించడం హర్షించదగిన విషయమని ఆయన తెలిపారు.

ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికార యంత్రాంగం పని చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడానికి ఈ విజయం నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదర్శనీయుడని, ఆయనకు తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మిగతా జిల్లాల కలెక్టర్లకు జనగామ సాధించిన విజయం స్ఫూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

ప్రజా పాలన ప్రభుత్వం
మహిళలకు పెద్దపీట వేస్తుంది
బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి
ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

వరంగల్ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ , హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, , వరంగల్, హనుమకొండ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజకవర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025- 26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లెయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారిని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. అధికారులుగా, పైలెట్లుగా, వ్యోమగాములుగా.. ఇలా భిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, మహిళలు ఏదైనా సాధించడానికి ఇదొక నిదర్శనం అన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మహిళలు అంది




వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళు _న్నామని అన్నారు. రాబోయే రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా డెయిరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో చేయడంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు కృషి మరువలేనిదన్నారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 32 కోట్ల రూపాయలతో మహిళల భాగస్వామ్యంతో మహిళా డెయిరీ ని త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. 3238 మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతున్న పాకాల మహిళా బ్యాంక్ మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

సంగం మండలానికి ఒక ఆర్టీసీ బస్సు రూ. 30 లక్షలతో మంజూరు చేయనైనదని , వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి మహిళా సంస్థలకు చేయూత నివ్వడమైనదని అన్నారు. గత సంవత్సరంలో ప్రారంభమైన ఇంద్ర మహిళా శక్తి పథకంలో జరిగిన అభివృద్ధిపై ఈరోజు మనము ఇందిర మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధికై మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముల్కనూర్ డైరీ ఫామ్ ఎలాగైతే అభివృద్ధి లో ఉందో అదే విధంగా ఎమ్మెల్యే గారి కృషితో పరకాల బ్రాండ్ మిల్క్ యూనిట్ ఏర్పాటు చేయుటకు దిశ నిర్దేశం జరుగుతుందని అన్నారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం గుర్తించి పెట్రోల్ బంక్ ప్రారంభించి ఉన్నట్లయితే ఆదాయం సమకూరుతుందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను కృతనిశ్చయంతో ముందుకు తీసుకపోవుటలో పునరంకితం అవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజనాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ను ఎంచుకున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ , సెర్ప్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, తాసిల్దార్ నాగరాజ్, అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సెర్ఫ్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ , సెర్ఫ్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, పరకాల తాసిల్దార్ , అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు హాట్ కామెంట్స్



హైదరాబాద్, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు హాట్ కామెంట్స్ ఢిల్లీలో ముఖ్యమంత్రి పక్కన ఉన్న వారంతా 'గార్బేజ్ బ్యాచ్' అని, రేవంత్ రెడ్డి చెత్త వ్యాఖ్యలతో ఢిల్లీలో కాలుష్యం మరింత పెరిగిందని హరీశ్ రావు మండిపడ్డారు. బనకచర్ల పైన రేవంత్ రెడ్డి నగ్నంగా దొరికిపోయారని, తన చీకటి బాగోతం కప్పిపుచ్చుకునేందుకు బజారులోని చెత్తను మీడియా ముందుంచారని హరీశ్ రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు ఎజెండాలో ఉందని ఏపీ ఇరిగేషన్ మంత్రి చెప్పినప్పటికీ, రేవంత్ రెడ్డి చర్చకు రాలేదని అనడం విరుద్ధమని ధ్వజమెత్తారు.

**పరిపాలనపై ప్రశ్నలు**

కేటీఆర్ సవాల్ విసిరితే చర్చకు రాని రేవంత్ రెడ్డి, కేటీఆర్ పైన పిచ్చి వాగుడు వాగుతున్నారని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పరిపాలన అంటే బ్యాగులు మోయడం కాదని, రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ లోనే పాలన చేస్తున్నారని విమర్శించారు. సచివాలయానికి ఎందుకు వెళ్లడం లేదని, ప్రజలను కలుస్తానని ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నించారు.

**'లైయింగ్ సిండ్రోమ్' వ్యాధితో బాధపడుతున్న సీఎం: హరీశ్ రావు**

సీఎం రేవంత్ రెడ్డి 'లైయింగ్ సిండ్రోమ్' అనే వ్యాధితో బాధపడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఢిల్లీ పర్యటనకు సంబంధించి మొదట ఏపీకి షాక్ అని లీక్ ఇచ్చి, ఆపై బనకచర్ల ప్రాజెక్టు ఎజెండాలో లేదని చెప్పి, ఆ తర్వాత హడావుడిగా ఢిల్లీకి వెళ్లారని పేర్కొన్నారు. నీటి ఒప్పందాల గురించి సీఎంకు తెలియదని, ఆయన ఇంటి దొంగ అని విమర్శించారు.

**అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ సిద్ధం**

ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడాలని, కేసీఆర్‌కు ఉన్న ఇమేజ్ రేవంత్ రెడ్డికి రాదని హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే అసెంబ్లీ పెట్టాలని, మైక్ కట్ చేయకుండా అన్ని అంశాలపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని సవాల్ చేశారు.

**ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు**

బీఆర్ఎస్ నాయకుల ఫోన్‌లను రేవంత్ రెడ్డి రోజూ ట్యాప్ చేస్తున్నారని, తమ వెనుక నిఘా పెట్టి ఇంటెలిజెన్స్ వాళ్ళను తిప్పుతున్నారని హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. విలేకరుల ఫోన్‌లను కూడా ట్యాప్ చేస్తున్నారని, వారితో మాట్లాడేది ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు.

**కేటీఆర్‌పై ఆరోపణలు - క్షమాపణ చెప్పాలని డిమాండ్**

చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారని హరీశ్ రావు తెలిపారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే కేటీఆర్‌కు ఏం సంబంధం అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటున్నారని ఆరోపించారు. కేటీఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించాలని, లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోకేశ్, కేటీఆర్‌ను అర్ధరాత్రి కలిశారని రేవంత్ రెడ్డి అంటున్నారని, రాష్ట్రంలో అర్ధరాత్రి గోడలు దూకే అలవాటు రేవంత్ రెడ్డికే ఉందని హరీశ్ రావు అన్నారు.

# గ్రూప్స్, RRB, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ పరీక్షకు ఉచిత శిక్షణ

హనుమకొండ, జూలై 17 (తీన్మార్ న్యూస్): గ్రూప్ (1,2,3,4), RRB, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఫౌండేషన్ కోర్సు కోసం 150 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్న స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ ఎస్.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.
అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఈనెల ఆగస్టు 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్షరూపాయలకు మించకూడదని అలాగే పట్టణ ప్రాంతంలో రెండు లక్షల రూపాయల వరకు మించకూడదని ఆయన పేర్కొన్నారు. ఎంపిక విధానం డిగ్రీ పరీక్షలో అత్యధిక మార్కుల ఆధారంగా అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారని మరిన్ని వివరాలకు 0870 -2571192, 040-2407118 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి



మొదటి పేజీ తరువాయి

అత్యంత ప్రాధాన్యతతో కార్యాచరణలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సీఈఓ సర్ఫ్‌పి కత్యాయిని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పలు పథకాలు

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇందిరమ్మ కలను సాకారం చేసే దిశగా మహిళా సంఘాలను అన్ని విధాలుగా బలోపేతం చేస్తోందని చెప్పారు.

**మహిళా సంఘాలకు రుణాలు, సేవల వివరాలు**

- రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలు మహిళా సంఘాలకు అందించబడినట్లు వెల్లడించారు.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో ములుగు జిల్లాలో 249.07 కోట్ల విలువైన రుణాలు మంజూరయ్యాయని తెలిపారు.
- 2025-26 సంవత్సరానికి గాను 618 సంఘాలకు 54.79 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామని వివరించారు.
- అంతేకాకుండా, 5109 సంఘాలకు 884.53 కోట్లు, 52615 మంది సభ్యులకు 10.74 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.
- మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు, కుట్టు మిషన్లు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, పాడి గేదెలు, పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు, సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని మంత్రి వివరించారు.

**బీమా సౌకర్యం, సంఘాలలో చేరికకు సూచనలు**

మహిళా సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు, సహజ మరణం జరిగితే 2 లక్షల రూపాయల వరకు బీమా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. 60 ఏళ్లు నిండినవారిని కూడా మహిళా సంఘాల్లో చేర్చాలని, 15 ఏళ్లు నిండిన ప్రతి యువతిని సంఘాల్లో భాగం చేసుకోవాలని సూచించారు.

**రుణాల తిరిగి చెల్లింపు, ప్రోత్సాహకాలు**

మహిళా సంఘాలు ఇప్పటివరకు 99 శాతం రుణాలను తిరిగి చెల్లించడంతో బ్యాంకులు స్వయంగా క్యూ కడుతున్న స్థాయికి చేరాయన్నారు. మహిళలు ప్రైవేట్ రంగాల్లోనూ, వ్యాపారాలలోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి కార్యకలాపాలు మహిళలకు నెలకు అదనపు ఆదాయాన్ని అందిస్తున్నాయని తెలిపారు.

**చెక్కుల పంపిణీ, ఇతర సేవలు**

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చెక్కుల పంపిణీతో పాటు మైనార్టీ శాఖ ద్వారా నలుగురు మహిళలకు కుట్టుమిషన్లను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# నటి రన్యారావుకు ఏడాది జైలు

## స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు

**బెంగళూరు :** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు– మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు– జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావు సహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్‌లు కీలక పాత్ర పోషించినట్లు– దర్యాప్తులో వెల్లడైంది. దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.

# భూమి కుంభకోణం కేసు

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

**న్యూఢిల్లీ, జూలై 17:** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపూర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ మ్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది.

# ప్రతి ఒక్క మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలి

సంఘంలోని తోటి మహిళలకు చేయూత అందించాలి
వ్యాపార రంగాలలో మహిళలదే పై చేయి కావాలి
ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలి

జనగామ జిల్లా, జూలై 17 (తీన్మార్ న్యూస్): గురువారం జనగామ పట్టణంలోని ఓం సాయి గార్డెన్స్ లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని కేక్ ను కట్ చేసి మహిళలకు స్ఫూర్తి ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు పలు వ్యాపార రంగాలలో ప్రావీణ్యత సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్న నేపద్యాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యాపార రంగాలలో మరింత ప్రావీణ్యత పొంది అభివృద్ధి పై పట్టు సాధిస్తూ ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నారు. మహిళలందరు కోటీశ్వరులు కావాలన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్ లో, జనగామ మున్సిపాలిటీ లో, పాలకుర్తిలో, బచ్చన్నపేట లో ఏర్పాటు చేయగా విజయవంతం గా నిర్వహించడంతో అభినందించారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నందిన పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటికే అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో

బస్ ల కొనుగోలు చేపట్టారని, సోలార్ యూనిట్ల స్థాపన, పెట్రోల్ బంక్



ల ఏర్పాటు తో కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ప్రతి సెంటర్ లో ఆగస్టు 15వ తేదీ లోపు 50 వనిత టే స్టాల్ లను చేపట్టాలన్నారు. పిల్లలను చదివించాలని, ఆడపిల్లలను తప్పక చదివించాలని, విద్యతో రాణిస్తే భవిష్యత్ పై నమ్మకం ఏర్పడుతుందన్నారు. స్కూల్ యూనిఫామ్ లను పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు. సఖి సెంటర్ ను మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. మన ఊరు... మన నీరు కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో సోక్ పిట్ ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టి విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, డి.పి.ఎం. నళిని నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం**

**ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి వివేక్**

**మెదక్, జూలై 17:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మెదక్ లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీ-న్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లకు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబి హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిరఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో చిరుతల సంచారం

**తిరుమల,జూలై17:** కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులుల సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు తెలుస్తున్నది.

# బీహార్‌లో ఆందోళన కలిగిస్తున్న హత్యలు

**పట్టపగలే ఆస్పత్రితో నేరస్థుడిని హతమార్చిన దుండగులు**

**పాట్నా, జూలై 17:** అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో హత్యల పరంపర ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న బీజేపీ నేత, వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా ఇంటి దగ్గరే హత్యకు గురయ్యారు. కారులో ఇంటికి చేరిన ఆయన్ను అతి సమీపం నుంచి తుపాకీతో కాల్చడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నుంచి ఇంకా తేరుకోక ముందు తాజాగా గురువారం ఉదయం పట్టపగలు ఆస్పత్రిలో కరుడుగట్టిన ఒక నేరస్థుడ్ని ప్రత్యర్థి గ్యాంగ్ తుపాకులతో కాల్చి చంపింది. ఈ ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నితీష్ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత కరవైందని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. కరుడుగట్టిన నేరస్థుడు చందన్ మిశ్రా వైద్యం నిమిత్తం పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. పాట్నాలోని పరాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ప్రత్యర్థి వర్గానికి ఐదుగురు సభ్యులు కలిగిన ముఠా ఆస్పత్రిలోని చందన్ మిశ్రా ఉన్న గదిలోకి ప్రవేశించి తుపాకులతో విరుచుకుపడ్డారు. బుల్లెట్లు- దూసుకెళ్లడంతో చందన్ మిశ్రా అక్కడికక్కడే చనిపోయాడు. ఇక తుపాకీ శబ్దాలకు రోగులు, బంధువులు హడలెత్తిపోయారు. అనంతరం దుండుగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయింది. బక్సర్ జిల్లా నివాసి అయిన చందన్ మిశ్రా కరుడు గట్టిన నేరస్థుడు. అతడిపై డజన్ల కొద్దీ కేసులున్నాయి. భాగల్పూర్ జైల్లో ఉంటున్నాడు. వైద్య చికిత్స కోసం పెరోల్‌పై పాట్నా ఆస్పత్రికి వచ్చాడు. అయితే ప్రత్యర్థి వర్గం కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. బాక్సర్ జిల్లా పోలీసుల సాయంతో నిందితులను గుర్తించినట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ హత్యలో ఆస్పత్రి సిబ్బంది ప్రమేయం ఉందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు- సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ కార్తీకాయ్ శర్మ పేర్కొన్నారు. చందన్ మిశ్రా గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని చెప్పారు. నేరస్థులను పట్టుకుంటామని ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటన దురదృష్టకరమని... దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. నేరస్థులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అన్నారు. అయితే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, హత్యలకు సిఎం సమాదానం చెప్పాలని విపక్ష తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు.

# శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, జూలై 17:** ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎంసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని అన్నారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని కోర్టుకు వివరించారు. పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి లీజు వచ్చేలా చూశారని తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారనడానికి ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. సబిత, కృపానందం కేసును తనకు అన్వయించుకోవడం సరికాదని.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

**ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**



**న్యూఢిల్లీ, జూలై 17:** భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ-శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు-చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

# ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

**కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి**

**కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి**

**దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్**

**హైదరాబాద్, జూలై 17:** బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయఇ. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023-24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024-25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కల్తీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శనం. వీటిని ఎత్తేస్తే తప్ప ప్రజల ప్రాణాలకు భరోసా లేదు.



# బీహార్‌లో నితీష్ ఉచిత వల

**125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్**

**పాట్నా,జూలై17:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఎద్దేవా చేశారు.

# అత్యుత్తమ వైద్యసేవా సంస్థగా స్విమ్స్

**ఏటా 146 కోట్లు అందిస్తున్న టిటిడి: ఛైర్మన్**



**తిరుపతి :** తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రిని అత్యుత్తమ వైద్యసేవా సంస్థగా తీర్చిదిద్దుతామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్విమ్స్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారని బీఆర్ నాయుడు గుర్తుచేశారు. స్విమ్స్‌కు అవసరమైన సదుపాలను తితిదే కల్పిస్తుందని.. ఏటా రూ.146 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. స్విమ్స్‌లోని పద్మావతి వైద్యకళాశాలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వైద్యపరికరాలను అందజేసింది. రూ.22 కోట్ల విలువైన అత్యాధునిక ఎంఆర్ఐ స్కానర్, 4డీ సీటీ-సిమ్యులేటర్ సిస్టంను విరాళంగా ఇచ్చింది. వీటిని గురువారం సాయంత్రం ఛైర్మన్ బీఆర్ నాయుడు, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, ఐవోసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీశ్‌కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడారు. ఐవోసీఎల్ విరాళంగా అందించిన అధునాతన వైద్య పరికరాలతో ఏడాదికి 2.5లక్షల మందికి తక్కువ ఖర్చుతో ఎంఆర్ఐ, రేడియో థెరపీ సేవలను అందించవచ్చన్నారు. అనంతరం ఆర్వీ కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి స్విమ్స్ అభివృద్ధికి, పేదల వైద్యసేవలకు తమవంతు సహాయ సహకారాలు అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం స్విమ్స్ ఆడిటోరియంలో వైద్యులు, విద్యార్థులతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు.




# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై

## సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన

వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదు

## వెస్టిండీస్‌పై ఫ్రాంచైజీ క్రికెట్ ఎఫెక్ట్ పడింది

## వెస్టిండీస్ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా

ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు భీకరంగా ఉండేది. కరీబియన్ జట్టుతో మ్యాచ్ అనగానే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోయేవారు. కానీ, ప్రస్తుతం విండీస్ క్రికెట్ జట్టు పరిస్థితి పూర్తి భిన్నంగా తయారైంది. అది రోజురోజుకూ పతనమవుతోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్?లో 27 పరుగులకే ఆలౌట్ అవ్వడం దీనికి ఓ ఉదాహరణ. అయితే దీనిపై ఆ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా స్పందించాడు. జట్టు ఇలా అయిపోవడానికి విండీస్ క్రికెట్ బోర్డే ప్రధాన కారణం అని అన్నాడు. ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదని, అందుకే 30 ఏళ్లలోపు ఉన్నవాళ్లు సైతం రిటైర్ అవుతున్నారని అన్నాడు. టాలెంట్ ఉన్న వాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని పేర్కొన్నాడు. ఈ విషయంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులను చూసి నేర్చుకోవాలని ఫైర్ అయ్యాడు.అంతేకాకుండా వెస్టిండీస్ క్రికెట్? పతనానికి ఫ్రాంచైజీ లీగ్?లే కారణం అని ఆరోపించాడు. భారీగా ఫీజు చెల్లిస్తున్నందున తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడడం కంటే ఐపీఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నాడు. ఈ కారణంగా తమ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నారని పేర్కొన్నాడు. ఇందుకు 29ఏళ్ల పూరన్ ఇటీవల కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించడమే ఉదాహరణగా చెప్పాడు."కెరీర్‌లో తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే ఆటగాళ్లు చాలా అనేకం ఉన్నారు. ఇందులో నికోలస్ పూరన్ లాంటి టాలెంటెడ్ క్రికెటర్లూ ఉన్నారు. అతడు 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. పూరన్ ఎందుకిలా చేశాడో అందరికీ తెలుసే. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆరుదాకా ఫ్రాంచైజీ లీగ్‌లు ఉన్నాయి. ఇవన్నీ తమ ప్లేయర్లకు భారీగా ఫీజు చెల్లిస్తున్నాయి" అని లారా రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. అయితే ఈ పరిస్థితికి విండీస్ బోర్డే కారణం అని లారా అన్నాడు కాగా, 29ఏళ్ల పూరన్ రీసెంట్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపర్చాడు. టీ20 స్టార్ గా పేరున్న పూరన్ పొట్టి ఫార్మాట్?లో 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. 61 వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే 2026లో టీ20 వరల్డ్?కప్ నేపథ్యంలో పూరన్ రిటైర్మెంట్ ఇవ్వడం విండీస్ జట్టుకు తీవ్ర నష్టం అని చెప్పవచ్చు.

# తొక్కిసలాట పాపం ఆర్‌సీబీదే

## హై కోర్టుకు నివేదిక సమర్పించిన కర్ణాటక ప్రభుత్వం



ఐపీఎల్ 2025 విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట పాపం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే అని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. హై కోర్టుకు సమర్పించిన నివేదికలో ఆర్‌సీబీ బాధ్యతారాహిత్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ టైటిల్ సాధించడంతో ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.బెంగళూరు నగరం వేదికగా నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు లక్షలాది మంది అభిమానులు తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక హైకోర్టు సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించిన నివేదికను కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు అందజేసింది. అందులో సంచలన విషయాలను వెల్లడించింది. 'ఆర్‌సీబీ నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట జరిగింది. విజయోత్సవ వేడుకల విషయంలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా వ్యవహరించింది. పోలీసులను సంప్రదించకుండా.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సోషల్ మీడియా వేదికగా విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని అభిమానులకు పిలుపునిచ్చింది. ఆర్‌సీబీ షేర్ చేసిన ఓ వీడియోలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి స్వయంగా అభిమానులు విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని పిలుపునిచ్చాడు. ఈ పోస్ట్‌ను 44 లక్షల మంది వీక్షించారు. ఈ వీడియో కారణంగా సుమారు 2-3 లక్షల మంది అభిమానులు స్టేడియానికి వచ్చేలా చేసింది. చిన్నస్వామి స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35 వేలు కాగా.. అభిమానులు లక్షల్లో తరలి వచ్చారు. గేట్ నంబర్ 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టి లోపలికి వచ్చే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌తో పాటు ఈవెంట్ ఆర్గనైజింగ్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) మధ్య సమన్వయం లేకపోవడమే ఈ దురదృష్టకర ఘటనకు కారణం. జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ప్రకారం స్టేడియం లోపల 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారు. బయట ఎవరూ లేరు. అంబులెన్స్‌లు కూడా ఘటన స్థలం వద్ద లేవు. పోలీస్ యంత్రాంగం వైఫల్యం కూడా ఉంది.'అని కర్ణాటక ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఈ రిపోర్ట్‌ను సీక్రెట్‌గా ఉంచేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని హైకోర్టు ఆదేశించడంతో.. ప్రభుత్వం సమర్పించిన వెంటనే బయటకు వచ్చింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ.. ఆర్‌సీబీ మేనేజర్, కేఎస్‌సీఏ అధికారులు, ఈవెంట్ మేనేజర్‌పై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తొక్కిసలాట నేపథ్యంలో విజయోత్సవ వేడుకలపై బీసీసీఐ ఆంక్షలు విధించడంతో పాటు పలు గైడ్‌లైన్స్ జారీ చేసింది.




# అదరగొట్టిన భారత మహిళల జట్టు

## ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో విజయం

సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్?ను 3-2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్?ఇండియా, ఇప్పుడు అదే జోష్?లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్? శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62లి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్?తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20లి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య ఛేధనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.

# తుది జట్టులో బుమ్రా ఉండాలి

## నాలుగో టెస్ట్‌లో బుమ్రా కీలకం

## మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా




ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా అన్నాడు. ఈ మ్యాచ్ గెలవడం భారత్‌కు కీలకమని, బుమ్రా లేకుండా బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో టీమిండియా 1-2తో వెనుకంజలో నిలిచింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి సెషన్ వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా మరో మ్యాచ్ మాత్రమే ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందే బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతానని చెప్పాడు. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా.. మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌కు బుమ్రా దూరమవుతాడనే ప్రచారం జరుగుతుంది. అయితే నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడించాలని దీప్ దాస్ గుప్తా సూచించాడు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, రికవరీ అయ్యేందుకు బుమ్రాకు ఈ విశ్రాంతి సరిపోతుందని చెప్పాడు. 'నాలుగో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడాలంటే ఖచ్చితంగా ఆడాల్సిందే. బుమ్రాను టీమిండియా తొలి, మూడు, ఐదో టెస్ట్ ఆడించాలనే ప్లాన్ గురించి విన్నాను. కానీ ప్రస్తుతం భారత్ 1-2తో వెనుకంజలో నిలిచింది. నాలుగో టెస్ట్ చాలా కీలకం. కాబట్టి వరల్డ్ బెస్ట్ బౌలర్ అయిన బుమ్రాను బరిలోకి దించాల్సిందే. నాలుగో టెస్ట్‌కు ముందు 8 రోజుల విశ్రాంతి లభించింది. ఐదో టెస్ట్ కంటే నాలుగో టెస్ట్‌లో బుమ్రాను ఆడించాల్సిన అవసరం ఎక్కువగా ఉంది.'అని స్టార్ స్పోర్ట్స్‌తో దీప్ దాస్ గుప్తా చెప్పుకొచ్చాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్ట్ జులై 23 నుంచి ప్రారంభం కానుంది.

# ఫిట్‌గా లేకపోతే పక్కన పెట్టండి

## టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్

ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రాకు పదే పదే రెస్ట్ ఇవ్వడాన్ని టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఫిట్‌గా లేకుంటే సిరీస్ మొత్తానికి పక్కన పెట్టాలని సూచించాడు. ఒక మ్యాచ్ ఆడి మరో మ్యాచ్ రెస్ట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించాడు. ఇవేం పిల్ల చేష్టలు అంటూ టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అసహనం వ్యక్తం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతాడని సిరీస్ ప్రారంభానికి ముందే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా కూడా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని తెలిపాడు.ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ మూడు టెస్ట్‌ల్లో టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. సిరీస్‌లో 1-2తో వెనుకంజలో నిలిచింది. సిరీస్‌పై పట్టు సాధించాలంటే టీమిండియాకు నాలుగో టెస్ట్ గెలవడం అత్యంత కీలకం. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా.. బుమ్రా నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నిర్ణయాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని సూచిస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంపై ఓ ఛానెల్‌తో మాట్లాడిన దిలీప్ వెంగ్ సర్కార్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'భారత జట్టు తరఫున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 7-8 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం



ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుషా గంభీర్, అగార్కర్‌కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు. ఫిట్‌గా ఉంటే జట్టుకు అందుబాటులో ఉండాలి. జట్టు తరఫున అన్ని మ్యాచ్‌లు ఆడాలి. బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను భారత్‌కు విజయాలు అందించగలడు. ఒక్కసారి విదేశీ పర్యటనకు వచ్చేరంటే.. జట్టు తరఫున ప్రతీ మ్యాచ్ ఆడాలి. వ్యక్తిగత ప్రాధాన్యత ఆధారంగా మ్యాచ్‌లను ఎంచుకునే ఆస్కారం ఇవ్వద్దు.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు.

# బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

## సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయి-ఎస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.








# సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ

అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు.





# హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి

హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.

# మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

# ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463